
# బ్రహ్మచారి వేట

- డాక్టర్ పి.వి. రమణ



నరుడు నాగరిక ముసుగు ధరించిన నాటినుండీ పదాలు, శబ్దాలు గూడా వాటి వాటి వొరిజనల్ అర్థాల్నీ, సంకేతాల్నీ జారవిడుచుకొన్నాయి. సరిహద్దులు, సముద్రాలు ప్రాధాన్యం కోల్పోయి, అన్ని ఖండాలు మానవ సంచారానికీ, సంకల్పానికీ తలలొగ్గి దాసోహమైపోయిన ఈ కాలంలో, మాటలు వాటి సహజార్థాల్ని మరీ కోల్పోయాయన్న విషయాన్ని ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. కొన్ని పదాలైతే సామూహిక అర్థాలకూ, వ్యవహారాలకూ ప్రతీకలుగా నిల్చిపోయినై, వాటి సహజత్వాన్నీ, సజీవత్వాన్నీ, గంభీరత్వాన్నీ కోల్పోయినై. ఇట్లా కోల్పోయిన వాటిల్లో 'వేట' అన్న పదం ఒకటి. రాజుల మహారాజుల రాచరిక లక్షణాల్లో, కార్యకలాపాల్లో 'వేట' అన్న పదం ఎంత దర్పంగా, దర్జాగా వెలిగిపోయేదో! ఇప్పుడీ పదం సామాన్యుల దైనందిన వ్యవహారాలకు బందీగా మిగిలిపోయింది.



## అనుమానం

ఈ మధ్య భాగ్య నగరానికి షూటింగ్ కోసం వచ్చిన మనీషా సడన్‌గా తనుంటున్న ఫైవ్ స్టార్ హోటల్ రూం మార్చేసింది. కారణం అక్కడ సదుపాయాలు సరిగ్గా లేవని చెప్పింది. అయితే నిజం అది కాదుట. తన బాయ్ ఫ్రెండ్ 'క్రిస్పిన్ జాన్ కా(న్రాయ్'ని పక్క గదిలో వుంటున్న రేఖ ఎక్కడ గద్దలా తన్నుకు పోతుందోనన్న భయంట. ఆఘమేఘాల మీద మరో ఫైవ్ స్టార్ హోటల్‌కి రూం మార్చేసింది. ఇంతకీ మనం అభినందించాల్సింది మనీషానా? రేఖనా?

నిత్యం అందరి నోళ్ళల్లో నలుగుతూ దాని గంభీరత్వాన్ని గంగలో కలుపుకొంది. కూటికీ, గూటికీ, నీడకూ నీటికీ, పిల్లల చదువుల సీటుకూ, బ్రతకు బాటుకూ అన్నిటికీ నేడు వేట... వేట.... వేట..., వేటలోనే నేడు బ్రతుకు వేలంపాట.

జీవనదులు, సుక్షేత్రాలు, చూడ చక్కని మనుషులు బూతు సినిమా నిర్మాతలు, రచ్చబండ రాజకీయాలు, జ్ఞాన పీఠాధిపతులు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నడిబొడ్డులో ఒకానొక పట్టణం అది. ఆ పట్టణంలో కిటకిటలాడిపోయేట్లుగా ఉద్యోగస్థులున్న ఒక కార్యాలయం, బాగా పెద్దదైన పచ్చని చెట్టుమీది పక్షులు గుర్తుకొస్తాయి ఈ ఉద్యోగుల్ని చూస్తుంటే. ఈ కార్యాలయం హెడ్డాఫీస్ రాష్ట్ర రాజధానిలో ఉంది. బ్రాంచి ఆఫీసులు మాత్రం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పట్టణంలోనూ ఉన్నాయి. ఇప్పుడు మన కథలోని కార్యాలయం గూడా అటువంటి ఒక బ్రాంచ్ ఆఫీసే, అన్ని చోట్లా ఉన్నట్లే ఈ కార్యాలయాన్ని అజమాయిషీ చేసే, సీనియర్, జూనియర్ అధికార్లు ఇద్దరున్నారు. ఒకరు మేనేజర్ రంగనాథం, రెండోవ్యక్తి డెప్యూటీ మేనేజర్ జోగినాథం, రూల్సు, చట్టాలు, రోకలిబండలు, సంజాయిషీలు, గదమాయింపులు, శిక్షింపులు, ఇవ్వన్నీ అన్నిచోట్లా ఉన్నట్లుగానే ఇక్కడ ఉన్నాయి. ఈ ఇద్దరి దయా దాక్షిణ్యాలను బట్టీ, ఆగ్రహ దురాగ్రహాలను బట్టి వాటి మోతాదులు నిర్ణయించబడుతూ ఉంటాయి. మేనేజర్ కటాక్షం ఉంటే పట్టాలు తప్పిన చట్టాలు గూడా పకడ్బంధీగా పాసైపోతుంటాయి. మేనేజర్ గుడిలో ఉన్నట్లు అభినయించినా, అసిస్టెంట్ మేనేజర్ మడికట్టుకొని ఉన్నట్లు నమ్మింపజూసినా వారి ఆంతర్యాల్లో మాత్రం స్వార్థం మరుగుతూనే ఉంటుంది. ఈ ఆంతర్యాల్లో ఒక్కోసారి మృగాలు కాపురం జేస్తాయి. జింకల్లాంటి క్రింది ఉద్యోగులను గుటుక్కున మ్రింగాలని ఆరాటపడుతుంటాయి ఈ మృగాలు, మరొకప్పుడు వీరి ఆంతర్యాల్లో గుంట నక్కలు ఊళలు వేస్తుంటాయి. సబార్డినేట్స్‌ను నంజుకు తినాలనీ, చిన్న తప్పులు చేసినా పదిమందిలో పెట్టి తైతక్కలాడించాలనీ ఈ నక్కలు ఉవ్విళ్ళూరుతుంటాయి.

రంగనాథం గది ఎదురుగానే జోగినాథం గది ఉంది. వారి వారి పేర్లను, హోదాను తెలియపరిచే బోర్డులు గూడా వారి గదుల బయట ఉన్నాయి. ఆ బోర్డుల మీది అక్షరాలు చీకట్లో పెద్ద పులి కళ్ళలా భయం గొల్పుతుంటాయి. కొందరు ఉద్యోగులకైతే అవి నల్లత్రాచు తెల్ల కోరల్లా కన్పించి గగుర్పాటు కల్గిస్తాయి. ఆ గదుల్లోకి అడుగుపెట్టటమన్నా, పెట్టి తిరిగి రావటమన్నా జరిగితే పునర్జన్మ ఎత్తినట్లుగానే భావిస్తారు కొందరు ఉద్యోగులు. ఉద్యోగాలకు ఉపద్రవమేదీ రాగూడదంటూ మొక్కుకోకుండా ఆ గదుల్లోకి అడుగుపెట్టే సాహసం ఉద్యోగులెవ్వరూ చేయరు. ఇదీ ఆ గదుల చరిత్ర సంక్షిప్తంగా.

ఉన్నట్లుండి ఆ ఆఫీసులో ఒక పెద్ద సంచలనం చెలరేగింది. ఆ సంచలనం క్రమేపీ సాగరంలా హోరు పెట్టసాగింది. ఈ హోరుకు ఆ ఇద్దరి అధికారుల గదులే స్థావరాలుగావటం ఉద్యోగులందరికీ వినోదంగానూ, సరదాగానూ ఉంది. ఇంతకీ ఈ హోరుకు కారణం వడ్లగింజలో బియ్యపు గింజ వంటిదే. ఆ ఆఫీసుకు కొత్తగా బదిలీయై వచ్చిన పరమానందం అసలు సిసలు బ్రహ్మచారి, అంతే గాదు, అందగాడు కూడా. ఇంకా పోస్టు గ్రాడ్యుయేట్. అదీ ఫస్టుక్లాస్ పోస్ట్ గ్రాడ్యుయేట్. ఇన్ని అరుదైన అర్హతలున్న పరమానందం రాక చిన్నా, పెద్దా అధికారులిద్దరికీ పట్టరాని ఆనందం కల్గించింది. వాళ్ళ హృదయాలను పరవశంతో పరవళ్ళు తొక్కించింది, మనసులో ఆశల సాగరాల హోరు సృష్టించింది. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్ళిద్దర్నీ భూమి మీద నడవకుండా చేసింది. ఇందుకు కారణం ఈ పాటికే పాఠకులు పసిగట్టి ఉండాలి, నిత్యరోగగ్రస్తుడైన కోటీశ్వరుడు నీవే దిక్కంటూ ప్రాక్టీసు లేని డాక్టర్ వద్దకు వస్తే, ఆ డాక్టర్ ఎంత పొంగిపోతాడో, రానే రాదనుకొన్న లాటరీ వచ్చి లక్షలు కుమ్మరిస్తే, టికెట్టు కొన్న వ్యక్తి ఎంతగా ఉబ్బి తబ్బిబ్బైపోతాడో, పరమానంధం రాక, రంగనాధం జోగినాధంలకు అంత సంబరంగా ఉంది.

పరమానందం తప్పులు చేసినా సంజాయిషీలు లేవు. లేటుగా ఆఫీసుకు వచ్చినా లేట్ మార్కుల్లేవు. అడ్డదిడ్డమైన పన్లు చేసినా రిమార్కుల్లేవు. ఆఫీసు రాకపోకల్లో వేళపాళల నిబంధన గూడా అతనికి

## వద్దు...వద్దు


అమీషా పాటిల్ ఇపుడో కొత్త నిర్ణయం తీసుకుంది. బాలీవుడ్ ప్రొడ్యూసర్లకు మల్టీ స్టారర్ చిత్రాలు చేయడం తప్పనిసరి. ఇది తెలిసి కూడా అమీషా "ఎవరయినా నాకు సెకండ్‌రోల్ ఆఫర్ చేస్తే చెయ్యను. అటువంటి ప్రొడ్యూసర్లు నా దగ్గరకు రావద్దు. నన్ను ఇబ్బంది పెట్టొద్దు" అంటోంది. మరి అసలు సినిమాలంటూ లేకపోతే ఏం చేస్తావ్? అన్న ప్రశ్నకు 'నేను ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడలిస్టని నా బతుకు నేను బతగ్గలను!' అంటోంది.

(అవును మరి...దిగితేనే గాని లోతు తెలీదుగా!)



లేవు. ఎప్పుడైనా రావచ్చు, పోవచ్చు. గదమాయింపుల్లేవు. చిన్నా, పెద్దా మేనేజర్ల గమనింపులే అతనికి లేవు. ఈ అపూర్వ అవకాశాలు, శ్రుతిమించిన అభిమానాలు అందుకోలేని అమాయకుడు పరమానందం. ఈ యుగంలో ఉద్యోగిగా ఉండదగ్గవాడే కాదు, ఆఫీసు వేళకు అయిదు నిముషాలు ముందే వచ్చి సీట్లో కూర్చుంటాడు పరమానందం. సాటి ఉద్యోగస్థుల పని గూడా తనే చేస్తుంటాడు. అందరూ వెళ్ళిపోయిన తర్వాతే ఆఫీసు వదిలిపెడతాడు. ఒట్టి అర్భకుడు. ఈ సిన్సియారిటీ రంగనాథం, జోగినాధంలకు మింగుడు పడేదికాదు. వేరే ఏ ఉద్యోగైనా ఇంతగా ఒళ్ళు వంచి, తలదించి ఆఫీసు పనిచేస్తే ఈ పెద్దా చిన్నా మేనజర్లకు ఆనందంగా ఉంటుందేమో. గాని పరమానందం విషయంలో మాత్రం కాదు. పరమానందం ఇంతగా శ్రమించటం వాళ్ళకు రుచించేదికాదు. ఇతరులంతమంది ఉద్యోగులుండగా, అంతలేసి జీతాలు తీసుకొంటూ ఉండగా పరమానందం అట్లా ఆఫీసుకతుక్కుపోయి అలసిపోవటం ఈ ఇద్దరు అధికార్లకూ ఇష్టముండకపోవటం అటుంచి, ఇతర ఉద్యోగుల మీద ఆనవసరమైన ఆగ్రహాన్ని ప్రదర్శించేవారు. పరమానందం ఇంత అలసిపోయినట్లు కన్పిస్తే చాలు రంగనాధం జోగినాధం విలవిలలాడిపోయేవారు. విషణ్ణ హృదయులైపోయేవారు.

ఈ విషయమట్లా ఉంచి ప్రతిరోజూ పరమానందాన్ని తమ ఇళ్ళకు భోజనానికి రమ్మనమని ఈ ఇద్దరు అధికార్లూ అదే పనిగా పోరు పెట్టేవారు. పోటాపోటీగా ఆహ్వానాలు అందించేవాళ్ళు. కనీసం సాయంత్రం తమతో షికారుకు రమ్మనమనీ, ఇంటికొచ్చి టీ




**జూహీ ఆశ!**

తల్లయిన జూహీ మళ్ళీ సినిమాల్లో నటిస్తోంది. పద్మాలయా వారి చిత్రంలో గోవిందా సరసన నటిస్తోంది. తెలుగులో వచ్చిన 'క్షేమంగా వెళ్ళి లాభంగా రండి' సినిమాని హిందీలో రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో తీస్తున్నారు. చూద్దాం! ఈ సినిమాలో జూహీ దక్షిణాది ప్రొడ్యూసర్లని ఏమైనా వేటాడగలుగుతుందేమో! ఆశపడటం తప్పులేదుగా!


తాగిపొమ్మనమనీ పరమానందాన్ని వత్తిడి పెట్టేవారు. ఎవరింటికి పోవాలో, ఎవరింటికి పోకూడదో, ఎవరింటికి పోతే ఎవరికాగ్రహం వస్తుందో, ఈ పరిస్థితుల్లో తానేం చేయాలో అర్థంగాక అల్లాడిపోయేవాడు పరమానందం. తొందరపడి తాను ఎవరి గడపలోకి వెళ్ళినా, మరొకరు తన ఉద్యోగానికే ఎసరు పెడతారన్న భయంతో పరమానందం దిక్కు తోచనట్లుగా బిక్కు బిక్కుమంటూ ఉండిపోయాడు. సాయంత్రం భోజనానికి తప్పక రమ్మనమని చిన్నా పెద్దా అధికారుల నుండి ఒకే సమయంలో పరమానందానికి కబురందింది. పరమానందం గుండె మరోసారి గుభేల్‌మంది. ఆ సంకటస్థితిలో జుట్టు పీక్కుంటూ విషయం విన్నవించటానికి డెప్యూటీ మేనేజర్ జోగినాధం ఇంటికి వెళ్ళి ఆయన ముందు మోకరిల్లాడు పరమానందం. పరమానందం అణకువ, ఆవేదన చూసిన జోగినాధం, తన పట్టుకొంచెం సడలిస్తూ, ఆజ్ఞ, ఆహ్వానం రెంటినీ స్వరంలో మిళితం చేస్తూ ఇట్లన్నాడు "సరే, ఈ సాయంత్రం రంగనాధం ఇంటికే వెళ్ళు. రేపు సాయంత్రం మాత్రం తప్పనిసరిగా మా ఇంటికి భోజనానికి రావాలి".

పరమానందం ఈ చక్రబంధంలో తన్నుకులాడుతూ ఉన్న సమయంలోనే తన ఇంటి సమీపంలోనే ఒక గది చూసి అందులో ఉండిపొమ్మన్నాడు జోగినాథం. ఇది పసిగట్టిన రంగనాథం తన క్వార్టర్‌లోనే అన్ని హంగులూ ఉన్న గది చూపి అందులోనే పరమానందాన్ని ఉండమన్నాడు. పరమానందం మరోమారు బావురుమన్నాడు. తన పట్ల ఇంతగా ఆదరాభిమానాలు చూపిస్తున్న పెద్దా, చిన్నా అధికారుల మనసుల్లోని అసలు మర్మాన్ని అవగతం చేసుకున్న పరమానందం ముక్కుమీద వేలు వేసుకొన్నాడు. తనకింకా పెళ్ళి కానందుకూ, తమ ముఖం మీద "టులెట్" లేదా "ఫర్ సేల్" బోర్డు అజ్ఞాతంగా ఉన్నందుకూ, ఇందువల్ల తన బ్రతుకే వంతుల వారీ భోజనాహ్వానాలకు తాకట్టు పడిపోయినందుకూ తనని తానే అసహ్యించుకున్నాడు పరమానందం. తనని బ్రహ్మచారి వెధవ గానే ఇప్పటివరకూ ఉంచినందుకు తొలిసారిగా తల్లిదండ్రుల్ని ఆడిపోసుకున్నాడు.

తాము అరనిమిషం ఆలస్యమైతే కందగడ్డలా ముఖాలు చేసికొని కసిరికొట్టే పెద్దా చిన్నా మేనేజర్లు, పరమానందం పట్ల చూపే వల్లమాలిన అభిమానానికి, ఆదరణ ఔదార్యానికీ, కారణం ఇదీ అని గ్రహించిన ఆఫీసు ఇతర ఉద్యోగులు మొదట్లో షాక్ తిన్నట్లుగా దిమ్మెరపోయినా, తర్వాత్తర్వాత పరమానందాన్ని పెద్ద పెట్టున ద్వేషించసాగారు. పరమానందం బ్రహ్మచారిగానే ఉన్నందుకు లోలోన ఉడికిపోయారు. వాళ్ళ గుండెలు అసూయాగ్నితో భుగభుగలాడాయి. తమకు లోగడే వివాహమైనందుకు, ఈ మహదావకాశాన్ని జారవిడుచుకొన్నందుకు తల్లడిల్లిపోయారు. ఇళ్ళకు వెళ్ళి ఆ బాధా ఈ బాధా



## గ్రేసీ డిమాండ్లు



'లగాన్' చిత్రంలో బుల్లి తెర నుంచి పెద్ద తెరకు పెద్ద హీరోయిన్‌గా ప్రమోట్ అయిన 'గ్రేసీ సింగ్' యిపుడు నిర్మాత దర్శకుల పాలిట కొన్ని డిమాండ్ల వర్షం కురిపిస్తుందట.

1. అన్నీ పెద్ద బ్యానర్లు అయివుండాలి.
2. అందరూ కమర్షియల్ డైరెక్టర్లే అయివుండాలి.
3. నా కాస్ట్యూమ్స్ డిజైనింగ్ నాకే విడిచిపెట్టాలి.
4. నేను అడిగినంత రెమ్యూనిరేషన్ సకాలంలో ఇవ్వాలి.
5. నాక్కావలసిన వాళ్ళంతా ఎప్పుడూ నాతోనే వుంటారు. దీన్ని ప్రొడ్యూసర్లు భరించాలి.

ఫలితం: ఇంత వరకూ ఆమె డిమాండ్లు అంగీకరించిన ప్రొడ్యూసర్లు ఒక్కరూ ఆమెను బుక్ చేసుకోడానికి సాహసించలేదు. అయితే తెలుగు హీరో నాగార్జున ఆమెను హీరోయిన్‌గా ఎంపిక చేసుకోవడం సాహసమే!

అర్థాంగుల మీద కుమ్మరించే వాళ్ళు ఆ బాధాగ్రస్త ఉద్యోగులు. ఆ అర్థాంగుల ఆగ్రహం పిల్లల వీపుల మీద ప్రతిఫలించేది.

భోజనానికి బిక్కుబిక్కుమంటూ వచ్చిన పరమానందాన్ని చూసి పరమానందం చెందిన జోగినాథం అల్లుడు వరసే కల్పి మాట్లాడాడు. సంబోధన సైతం "అల్లుడూ" అనే చేశాడు. భక్ష్య భోజ్యాలన్నీ కొసరి కొసరి కూతురు చేత వడ్డింపచేశాడు. ఏనాడు సినిమా చూడటంగానీ, ఆ విషయం ప్రస్తావించటంగానీ చేయని జోగినాథం ఇంటిల్లిపాదికీ సినిమా యోగం పట్టించాడు. ఈ కార్యక్రమానికి పరమానందం చీఫ్ గెస్ట్ అని వేరే చెప్పనవసరం లేదుగదా!

ఇక మేనేజర్ రంగనాథం తన కారులో పరమానందాన్ని ఇంటికి తీసుకువెళ్తూ "ఇదిగో పరమానందమూ" అని ఆప్యాయత తొణికిసలాడుతూ పిల్చాడు.

"ఎస్... సర్"

"నీది ఎమ్.ఏ.లో ఎకనమిక్స్ గదూ?"

"అవున్సర్"

"ఎకనమిక్స్‌కు మంచి ప్రాస్పెక్ట్స్ ఉన్నాయి దేశంలో, ఏమంటావ్?"

ఏమన్నా మీతో చిక్కే అని అందామనుకొని "అట్లాగే విన్నాను సర్" అన్నాడు పరమానందం.

"ఐ.ఎ.యస్.కు కూర్చోవోయ్, కావాల్సిన పుస్తకాలూ, సరంజామా నే తెప్పిస్తా. నీ భవిష్యత్తూ భద్రంగా ఉంటుంది. ఇక్కడ పనిచేస్తూ ఐ.ఎ.యస్ అయినావంటే మన ఆఫీస్‌కే క్రెడిట్.."

"ఆఫీస్‌కు కాదు క్రెడిట్... నా మామగారు కావాలని ఎత్తులు వేస్తున్న నీకే" పరమానందం మనసులో ఘోష. కారులో కూర్చున్నాడేగాని చెడ్డ కంపరంగా ఉంది పరమానందానికి. జింకను పంజాతో సుతిమెత్తగా దువ్వుతున్న పెద్ద పులి దృశ్యం కళ్ళముందు కన్పించి వణికిపోయాడు పరమానందం.

ఒకానొక దురదృష్టకరమైన ఘడియలో, అటు రంగనాథం, ఇటు జోగినాథంల మతులు మొద్దుబారిపోయేంతగా ఈ కథ విచిత్రమైన మలుపు తిరిగింది. ఈ పెద్దా, చిన్నా మేనేజర్ల ఆశలూ, అభిలాషలూ, వ్యూహ పరంపరలూ కార్యరూపం దాల్చకముందే, పరమానందానికి మరో పెద్ద పట్టణంలో ఉండే ఈ బ్రాంచి హెడ్డాఫీస్‌కు ట్రాన్స్‌ఫరైంది. క్షణం ఆలస్యం చేయకుండా శీఘ్రమే వచ్చి జాయినవ్వమని జనరల్ మేనేజర్ నుండి టెలిగ్రాం సైతం పరమానందం అందుకొన్నాడు. పరమానందం గుండె పట్టరాని ఆనందంతో గంతులేసింది. పంజరంనుండీ, పెద్దా, చిన్నా మేనేజర్ల ఎత్తుగడల పట్టునుండి ఈ విధంగా విడుదల లభించినందుకు పరమానందానికి ఎంతో సంబరంగా ఉంది.

రిలీవింగ్ ఆర్డర్స్ తీసుకుని పరమానందం వెళ్ళిపోతుంటే రంగనాథం, జోగినాథంలు నిశ్చేష్టులై నిలబడిపోయారు. చేతికందిన ఒక మహత్తర పెన్నిధి మాయమైపోతున్నట్లు, తమ గుండెల మీది అవివాహిత కూతుర్లు అనే కుంపటిని చల్లార్చే సాధనం తరలిపోతున్నట్లూ క్షోభ చెందారు ఈ ఇద్దరు అధికార్లూ. కలల ఫలితం కంటి చూపు కందనంత దూరంగా వెళ్ళిపోతున్నందుకు నిరాశా నిట్టూర్పులతో కొట్టుకులాడిపోయారు రంగనాథం, జోగినాథంలు. పరమానందాన్ని మళ్ళీ ఈ బ్రాంచికి ట్రాన్స్‌ఫర్ చేయించుకోలేమా అన్న ఆశ ఈ ఇద్దరు అధికార్ల మనసుల్లో మెరిసి, కొద్దిగా ఊరట చెందారు.

హెడ్డాఫీసుతోపాటు, అన్ని బ్రాంచి ఆఫీసులను కంట్రోల్ చేసి ఆధిపత్యం చెలాయించే జనరల్ మేనేజర్‌గారికీ అందమైన కూతురుందనీ, ఆమె కూడా పెండ్లి ఈడు కెదిగి వచ్చిందనీ, అందుకోసం ఆయన "వరుని వేట"లో తలమునకలా నిమగ్నమై ఉన్నాడనీ ఈ విషయాలన్నీ అటు రంగనాథం, జోగినాథంలకూ, పరమానందానికి తెలియక పోవటం వాళ్ళ తప్పు కాదు కదా! పరమానందం అకస్మాత్ ట్రాన్స్‌ఫర్‌కు కారణమిదే అని తెల్సుకోవటానికీ, తెల్సుకొని లబోదిబోమనటానికీ ఎక్కువ సమయం అవసరం లేదు.

మొత్తానికి ఆ బ్రాంచాఫీసు నుండి పరమానందం దూరం గాబోతున్నందుకు ఎక్కువగా సంతోషించింది, ఊపిరి సజావుగా పీల్చుకోగల్గిందీ ఆ బ్రాంచాఫీసు వివాహిత ఉద్యోగులేనన్న విషయాన్ని ప్రత్యేకించి పేర్కొనవలసిన అవసరం లేదు గదా! ❀

